## ఘనంగా హనుమాన్ జయంతి

**నర్సాపూర్ రూరల్, జూన్ 1,ప్రభాతవార్త:** హనుమాన్ జయంతి వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని చింతకుంట గ్రామంలోని జల హనుమాన్ ఆలయంలో నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు, బిజెపి రాష్ట్ర నాయకులు వాల్దాస్ మల్లేష్‌లు హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ మాలాధార స్వాముల 41వ రోజు పూజా కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ రామ భక్తుడు , అభయాంజనేయుడు, ప్రజలందరికి అండగా ఉండి ప్రతి పనిలో విజయం చేకూర్చాలని కోరుకున్నట్లు వారు తెలిపారు. అనంతరం స్వామి వారి పల్లకి సేవలో వారు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ బాలరాజు, నర్సాపూర్ కౌన్సిలర్ పంబాల రామచందర్, గురుస్వామి యాదాగౌడ్, నర్సాపూర్ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, నాయకులు బిక్షపతి, నాగభూషణం, ఉదయ్ కుమార్, శివప్రసాద్‌గౌడ్, మోహన్‌దాస్, బాలరాజు, విజయ్ కుమార్, నాగేష్, శ్రవన్‌కుమార్, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

## కొల్చారం మండలంలో పర్యటించిన జిల్లా పంచాయతీ అధికారి

**కొల్చారం, జూన్ 1 ప్రభాతవార్త:**

కొల్చారం మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి ప్రాథమిక పాఠశాలలో రెండు రోజుల్లోగా సోక్‌పిట్ నిర్మాణం పూర్తి చేయాలని జిల్లా పంచాయితీ అధికారి యాదయ్య అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశాల మేరకు శనివారం కొల్చారం మండలంలోని పోతంశెట్టిపల్లి గ్రామ పంచాయితీ క్రాడ్ రోడ్‌లో ఉన్న ప్రాథమిక పాఠశాలలో సోక్‌పిట్ నిర్మాణం పనులను, నర్సరీలో మొక్కల పెంపకం పనులను జిల్లా పంచాయితీ యాదయ్య పరిశీలించారు.

రెండు రోజుల్లో సోక్‌పిట్ పనులు పూర్తి చేయాలని పంచాయితీ కార్యదర్శి అరుంధతిని ఆదేశించారు. అలాగే అప్పాజిపల్లి గ్రామంలో పల్లె ప్రకృతి వనం, నర్సరీలో మొక్కల పెంపకం గురించి పంచాయితీ కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమలో ఎంపీడీవో లక్ష్మీనర్సింలు, ఏపీవో మహిపాల్‌రెడ్డి, ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులు అరుంధతి, ఫణీంద్ర కృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్లు లక్ష్మీ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



మంత్రి రాజనర్సింహను కలిసిన కొండపోచమ్మ భూనిర్వాసితులు

## కొండపోచమ్మ నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తా

**-ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**ములుగు, జూన్ 1 (ప్రభాతవార్త):** కొండపోచమ్మ నిర్వాసితుల సమస్యలు పరిష్కరానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు. శనివారం కాంగ్రెస్ నాయకుడు ఎడ్ల పోచయ్య ఆధ్వర్యంలో సంగారెడ్డిలోని మంత్రి నివాసంలో భూనిర్వాసితులు కలిసి తమ గోడును వినిపించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మీకు జరిగిన అన్యాయం అంతా ఇంతా కాదన్నారు. మీకు రావాల్సిన ప్యాకేజీలు ప్రభుత్వం నుండి విడుదల చేసేవిధంగా కృషి చేస్తామన్నారు. ఎవరూ అధైర్యపడవద్దని సిఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తానని భరోసా కల్పించారు. మంత్రిని కలిసిన వారిలో బాబు, నర్సింలు, కిష్టయ్య, దేవిరెడ్డి, మల్లయ్య, మహేష్ ఉన్నారు.

## టెన్త్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ : సిపి అనురాధ

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

జిల్లా కేంద్రంలో అడ్వాన్స్ సప్లమెంటరీ పదో తరగతి పరీక్షలు నిర్వహిస్తున్న ప్రభుత్వ హైస్కూల్ ఉర్దూమీడియం నాసర్‌పురా పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు సీపీ డా॥అనురాధ తెలిపారు. ఈ నెల 3 నుంచి 13 వరకు పదో తరగతి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈనెల 3 నుంచి 13 వరకు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందన్నారు. పరీక్షలు జరిగే సమయంలో అందుబాటులో ఉండే జిరాక్స్ సెంటర్లు మూసి వేయాలన్నారు. పరీక్ష సమయానికి గంట ముందుగానే విద్యార్థులు పరీక్ష కేంద్రానికి చేరుకోవా లన్నారు. మానసికంగా ఎలాంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలన్నారు.

## నూతన చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

**అడిషనల్ డిసిపి మల్లారెడ్డి**



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న అడిషనల్ డీసీపీ మల్లారెడ్డి

**సిద్దిపేట రూరల్, జూన్ 1, ప్రభాతవార్త :** నూతన చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పరిజ్ఞానం పెంచుకోవాలని అడిషనల్ డీసీపీ మల్లారెడ్డి సూచించారు. సీపీ డా॥అనురాధ అదేశాలమేరకు శనివారం పోలీసు అధికారులకు, సిబ్బందికి జూలై 1 నుంచి అమలయ్యే నూతన పట్టాలపై సీపీ కార్యాలయంలో శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కానిస్టేబుల్ నుంచి అధికారుల వరకు నెల రోజులో శిక్షణ పూర్తి చేయడం జరుగుతుందన్నారు. నూతన చట్టాలపై పోలీసు సిబ్బంది సంపూర్ణ అవగాహన పెంచుకోవాలన్నారు. భారతీయ న్యాయ సంహిత(బిఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్ష సంహిత(బిఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్యా అధినియం(బిఎస్ఎ) మూడు చట్టాలు జూలై 1 నుంచి అమల్లోకి రానున్నాయన్నారు. నూతనంగా అమల్లోకి వచ్చే మూడు చట్టాలు శాంతిభ ద్రతల పరిరక్షణలో మైలురాయిగా నిలుస్తాయన్నారు. త్వరలోనే నూతన చట్టాలక సంబంధించిన బుక్స్ సిబ్బందికి, అధికారులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. శిక్షణ కార్యక్రమంలో సీఐలు శ్రీధర్, జానకీరామ్‌రెడ్డి, కమలాకర్, ఎస్ఐలు నరేందర్‌రెడ్డి, చంద్రమోహన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నూతన చట్టాలపై పోలీసు అధికారులకు, సిబ్బందికి శిక్షణ ఇచ్చారు.

## మహంకాళి దేవస్థానం ఆలయ ఇవోగా రవికుమార్‌శర్మ

**రామాయంపేట, జూన్ 1 ప్రభాతవార్త :** రామాయంపేట మహంకాళీ దేవస్థానం ఆలయ కార్యనిర్వాణాధికారి (ఈఓ)గా కందికోట రవికుమార్ శర్మ నియమకమయ్యారు. 2001లో రామాయంపేట మహంకాళి దేవస్థానం ఆలయ మేనేజర్‌గా నియామకమైన మోహన్‌రెడ్డి, ఆ తర్వాత ఈవోగా చార్జ్ తీసుకున్నారు.23 ఏళ్లుగా రామాయంపేట మహంకాళి దేవస్థానంకు సేవలందించిన ఆయన శుక్రవారం నాడు పదవీ విరమణ పొందారు. సిద్దిపేట పట్టణంలోని శరబేశ్వర ఆలయ ఈవోతో పాటు కోటిలింగాలు, కొండపోచమ్మ దేవాలయాలకు ఈఓగా ఉన్న రవికుమార్ శర్మ రామాయంపేట మహంకాళి దేవస్థానం ఈవోగా అదనపు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన దేవాలయంలో అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మెన్ సరాపు పాండురంగచారి, సిద్దిపేట వీర హనుమాన్ దేవాలయం జూనియర్ అసిస్టెంట్ చంద్రప్రకాష్, ఆలయ పూజారితోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## ఏకరూప దుస్తులను సకాలంలో అందించాలి

**నర్సాపూర్ రూరల్, జూన్ 1, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలు త్వరలో ప్రారంభం అవుతున్నందున ఏకరూప దుస్తులను సకాలంలో అందించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాసరావు అన్నారు. శనివారం మూసాపేట గ్రామంలో ఏకరూప దుస్తుల స్టిచ్చింగ్ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమయ్యేలోపు ఏకరూప దుస్తులను సిద్దం చేయాలన్నారు. మహిళా సంఘాలచే ఏర్పాటు చేసిన టైలరింగ్ కేంద్రం పని తీరును ఆయన ప్రశంసించారు. కార్యక్రమంలో ఏపీఎం మార్గం గౌరి శంకర్, సీసీలు దేవిసింగ్, ఆంజనేయులు, టైలరింగ్ సభ్యులు రాణి, స్వప్న, అరుంధతి తదితరులు పాల్గొన్నారు.



ముసాపేటలో ఏకరూప దుస్తుల కేంద్రాన్ని పరిశీలిస్తున్న శ్రీనివాసరావు

# రైతులకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలి

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



ఫర్టిలైజర్ దుకాణంలో తనిఖీలు చేస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

**సంగారెడ్డి బ్యూరో, జూన్1 ప్రభాతవార్త:**

రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలని సంబంధిత విత్తన, ఎరువుల దుకాణదారులు, వ్యవసాయ శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. శనివారం నార్సింగిలోని పలు ఫర్టిలైజర్ దుకాణాల్లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. అలాగే నార్సింగి మండలంలో జీలుగ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. మండలంలో ఇప్పటివరకు 170 క్వింటాళ్ల జీలుగ విత్తనాలకు 169.80 క్వింటాళ్ల జీలుగ విత్తనాలు రావడం జరిగిందని, 60 క్వింటాళ్ల పెద్ద జనుము విత్తనాలకుగాను 60 క్వింటాళ్ల పెద్ద జనుము విత్తనాలు రావడం జరిగిందన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా 60శాతం సబ్సిడీపై జీలుగ, జనుము విత్తనాలను తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ, నేషనల్ సీడ్ కార్పోరేషన్ ద్వారా జిల్లావ్యాప్తంగా 6400 క్వింటాళ్లకుగాను 4956 క్వింటాళ్ల జీలుగు, జనుము విత్తనాలను జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలకు ప్రాథమిక సహకార సంఘం, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాలు, డీసీఎంఎస్ కేంద్రాల ద్వారా రైతులకు అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా 80 శాతం పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ పూర్తయిందని, మిగిలిన 20 శాతం విత్తనాల పంపిణీ కూడా త్వరలో పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ వానాకాలం సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా 40 వేల ఎకరాల్లో ప్రత్తిసాగయ్యే అవకాశం ఉందని, అందుకు అనుగుణంగగా జిల్లా వ్యాప్తంగా విత్తనా డీలర్ల వద్ద అన్ని రకాల కంపెనీలకు చెందిన వివిధ బ్రాండ్ల ప్రతి విత్తనాలు 397000 ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని, బీటీ 2 హైబ్రీడ్ విత్తనాలన్నీ సుమారుగా ఒకే రకమైన దిగుబడిని పొందే అవకాశం ఉందన్నారు.జిల్లా వ్యాప్తంగా ప్రత్తి విత్తనాల కొరత లేదని, భూమిలో సరైన తేమ శాతం ఉన్నప్పుడు మాత్రమే విత్తనాలు వేయాల్సిందిగా రైతులను కోరారు. ఒకటి రెండు పెద్ద వానలు పడిన తరువాత మాత్రమే విత్తనాలు విత్తుకోవాలని రైతులకు సూచించడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా 327113 ఎకరాల్లో వరి, 40619 ఎకరాల్లో ప్రత్తి, 373509 ఎకరాల్లో మొక్కజొన్న మొత్తం కలిపి 373509 ఎకరాల్లో పంటలు సాగయ్యే అవకాశం ఉందని,వీటికి సరిపడా ఎరువులు ప్రస్తుతం యూరియా 11328, డీఏపీ 612, కాంప్లెక్స్ 2874, పొటాష్ 362, సూపర్ ఫాస్పేట్ 241 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. నాణ్యమైన విత్తనాలను అందజేయాలనే ఉద్దేశంతో ఎప్పటికప్పుడు విత్తన డీలర్ల దుకాణాలను వ్యవసాయ, పోలీస్ శాఖ కలిపి నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ కల్తీ విత్తనాలను నిరోధించడానికి నిరంతరం తనిఖీలు జరుగుతున్నాయన్నారు. రైతులు వ్యవసాయ శాఖ జారీ చేసిన విత్త లైసెన్స్ కలిగిన దుకాణాల ద్వారా మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని, తీసుకున్న విత్తనానికి తప్పనిసరిగా బిల్లులను, విత్తన ప్యాకెట్లను పంటకాలం అయ్యే వరకు జాగ్రత్త పరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు ముస్తాబైన కలెక్టరేట్

**ఎన్నికల నియమావళికి లోబడి**

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**సంగారెడ్డి బ్యూరో, జూన్ 1 ప్రభాతవార్త:** ఎన్నికల నియమావళికి లోబడి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని స్థానిక కలెక్టర్ కార్యాలయంలో జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆవిర్భావ దినోత్సవం రోజున సిబ్బంది విధులకు తప్పకుండా హాజరు కావాలని, తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించి అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఎన్నికల కోడ్ ఉన్నందున రాజకీయ ఉపన్యాసాలు లేవని చెప్పారు. ఉదయం 8.55 నిమిషాలకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని అమీరవీరుల స్మారక స్థూపం వద్ద జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఇతర అధికారులు శ్రద్ధాంజలి ఘటించి తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పిస్తారు. ఉదయం 9.00 గంటలకు జాతీయ పతాకావిష్కరణ, గౌరవ వందనం లాంటి కార్యక్రమాలు జరుగనున్నాయి. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో పద్మ, ఏవో యూనాస్, మెదక్ ఆర్డీవో రమాదేవి, మెదక్ తహశీల్దార్ శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కొత్తపల్లిలో మట్టిని అక్రమంగా తరలిస్తున్న దృశ్యం

## మట్టిని అక్రమంగా తరలిస్తున్న టిప్పర్లు సీజ్

**రాయపోల్ జూన్ 1 ప్రభాతవార్త :** ఎలాంటి అనుమతులు లేకుండానే ఎవరి ఇష్టానుసారం వారే యదేచ్చగా పర్యావరణాన్ని కాలుష్యం చేస్తున్నారు. చెరువులు, కుంటలలో మట్టి తరలించాలంటే రెవెన్యూ శాఖ,నీటి పారుదల శాఖ అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకొని వారి అవసరానికి నిమిత్తం మాత్రమే మట్టిని తరలించాలి. కానీ ఎవరి అనుమతి లేకుండానే పెద్ద పెద్ద టిప్పర్ లాంటి భారీ వాహనాలు హిటాచి ప్రొక్లైన్‌లతో అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. ఇలా వాల్టా చట్టం నిబంధలనకు విరుద్ధంగా మట్టిని తరలించడం చట్టరీత్యా నేరం అయినప్పటికి ఎవరూ కూడా నిబంధనలకు విరుద్ధంగా భూకాలుష్యం, వనరుల విధ్వంసానికి పాల్పడుతున్నారు.రాయపోల్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో మామిడికుంట నుండి గత వారం రోజుల ఎలాంటి అనుమతులు లేకుండానే టిప్పర్ల సహాయంతో మట్టిని తరలిస్తున్నారు. మట్టిని రైతులతోపాటు గజ్వేల్ పరిసర ప్రాంతాలకు తరలించడంతో విషయం తెలుసుకున్న గ్రామస్తులు రెవెన్యూ అధికారులకు సమాచారం అందించి టిప్పర్లను అడ్డుకున్నారు. గ్రామస్తులు ఎవరి అనుమతులు లేకుండా గజ్వేల్‌కి మట్టిని ఎలా తరలిస్తారని వాహనదారులను నీలదిసారు. సంఘటన స్థలానికి చేరుకున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్ భాను ప్రకాష్,పోలీస్ సిబ్బంది హిటాచి టిప్పర్ వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**డిసిసిబి డిజిఎం సతీష్‌రెడ్డి**

**సిద్దిపేట అర్బన్, జూన్ 1, ప్రభాతవార్త :**

సహకార బచ్ పన్ భరోసా డిపాజిట్ పథకంలో 10 యేండ్లలోపు చిన్నారులకు డిపాజిట్ చేసుకునే అవకాశాన్ని 9 యేండ్లలో రెట్టింపు మొత్తాన్ని పొందే విధంగా ఈ పథకం ఉపయోగపడతుందని సిద్దిపేట డీసీసీబీ డిజిఎం సతీష్‌రెడ్డి ఖాతాదారులకు సూచించారు.సిద్దిపేట డీసీసీబీ బ్యాంకు అవరణలో ఏర్పాటు చేసిన ఇంటింటికి డీసీసీబీ బ్యాంక్ సర్వే డిపాజిట్ సేకరణ మహోత్సవం గోడ పత్రికను అవిష్కరించారు. ఈ సందర్భంగా ఖాతాదారులకు బ్యాంకు ద్వారా అందిస్తున్న సేవలను వివరించారు. కార్యక్రమంలో సిద్దిపేట సొసైటీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మిట్టపల్లి సొసైటీ చైర్మన్ శ్రీనివాస్‌యాదవ్, సిద్దిపేట వార్డు కౌన్సిలర్ దీప్తి నాగరాజు, సంఘం కార్యదర్శులు సిద్దిపేట బ్యాంకు మేనేజర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



అక్రమ నిర్మాణాలపై కలెక్టర్‌కు చేసే ఫిర్యాదును చూపుతున్న దృశ్యం

## అక్రమ నిర్మాణాలు ఆపాలి.. మున్సిపల్ కమిషనర్‌కు వినతి

**జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన రెడ్డి కాలనీవాసులు**

**రామాయంపేట మున్సిపాలిటీ, జూన్ 1, ప్రభాతవార్త :** రామాయంపేట మున్సిపాలిటీలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను ఆపాలని స్థానిక 5వ వార్డు పరిధిలోని రెడ్డి కాలనీలోని కొందరు మున్సిపల్ కమీషనర్‌కు విన్నవించి, జిల్లా కలెక్టర్‌కు సైతం ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. రెడ్డి కాలనీ ప్రాంతంలో ఒక వ్యక్తి అక్రమ నిర్మాణం చేపడుతున్నట్లు గత డిసెంబర్ 6వ తేదిన మున్సిపల్ కమీషనర్‌కు ఫిర్యాదు చేసామని, ఫిర్యాదుతో అప్పుడు నిర్మాణం నిలుపుదల చేసారని, కాని ఇప్పుడు మళ్లీ తిరిగి తను ఎలాంటి సెట్‌బ్యాక్ లేకుండా మున్సిపల్ చట్టానికి విరుద్ధంగా నిర్మాణం చేపడుతున్నాడని, అట్టి నిర్మాణం నిలుపుదల చేసి చర్యలు తీసుకోవాలంటూ శుక్రవారం మున్సిపల్ కమిషనర్‌కు విన్నవించారు. అయితే ఇదే విషయమై శనివారం వారంతా మున్సిపల్ కార్యాలయానికి చేరుకొని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు విలేకరులతో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిర్యాదుదారులు కర్నాల వినోద్‌కుమార్, ఫ్లోవెల్ కిష్టారెడ్డి, ఎల్లం, మల్లేశం, అబ్రమైన గంగారంతో పాటు వివిధ పార్టీలకు చెందిన కంభంపాటి విప్లవ్ కుమార్, జంగంపల్లి శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వాణిజ్య బ్యాంకులకు ధీటుగా డిసిసిబి సేవలు

**నారాయణఖేడ్ టౌన్, జూన్ 1, ప్రభాతవార్త:** వాణిజ్య బ్యాంకులకు ధీటుగా డిసిసి బ్యాంక్‌ల ద్వార సేవలు అందిస్తున్నామని డిసిసిబి డిజిఎం సర్వేశ్వరరావు అన్నారు. ఇంటింటికి డిసిసిబి సేవలు కార్యక్రమంపై శనివారం పట్టణంలోన డిసిసిబ్యాంక్ ఖాతాదారులతో అవగాహనకార్యక్రమం నిర్వహించి బిసిసిబి ద్వారా అమలు చేస్తున్న పథకాలకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. . ఈ సదర్భంగా సర్వేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలోని 49 బ్యాంకుల ద్వార ఇప్పటి వరకు 40 కోట్ల రూపాయలను రుణాలుగా అందించినట్లు గుర్తు చేశారు. చిన్నారుల కొరకు బచ్చన భోరోసా డిపాజిటల్ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. పేదళ్ల చిన్నారుల కొరకు ఏర్పాటు చేసిన ఈ పథకంలో చేస్తే 9 ఏండ్లలో డిపాజిట్ సొమ్మురెట్టింపు అవుతుందన్నారు. ఇంటింటికి డిసిసిబి సేవలు కార్యక్రమంలో భాగంగా నెల రోజుల పాటు బ్యాంక్ సిబ్బంది రోజు ఒకొక్కరు 50 మంది వద్దకు చేరుకుని బ్యాంక్ అందిస్తున్న సేవల గురించి వివరిస్తారన్నారు. ప్రజలు బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్లు వెంకటరాములు, స్థానిక బ్యాంక్ మేనేజర్ వెంకటేష్, టిపిసిసి సభ్యులు, మాజీ ఎంపిపి అధ్యక్షులు శంకరయ్యస్వామి, ఐకెపి ఏపిఎం టిక్యానాయక్, వంశీకృష్ణ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీనివాస కళ్యాణం

**మార్మోగిన గోవింద నామస్మరణ**

**సంగారెడ్డి బ్యూరో, జూన్1 ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న శ్రీవారి 34వ బ్రహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం శ్రీ శ్రీనివాస పద్మావతి కళ్యాణం నేత్ర పర్వంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు నరేంద్ర ఆచార్య ఆధ్వర్యంలో ఉత్సవ మూర్లుకు పవిత్ర జలాలతో అభ్యంగన స్నానమాచరింపజేశారు. పట్టు వస్త్రాలు ధరింపజేసి, బంగారు అభరణాలతో అలంకరణ చేశారు. ఆలయ ప్రాంగణంలో గల మండపంలో ప్రత్యేకంగా అలంకరించిన కళ్యాణ వేదికలో ఉత్సవమూర్తులను ఆసీనులు గావించారు. రుత్వికులు అభిషేకాచార్యులు, ఫణీంద్ర చార్యులు, జితేంద్ర చార్యులు, సత్యనారాయణ చార్యులు, రంగా చార్యులు వేద మంత్రాలు వల్లవేయగా మృధుమధుర సన్నాయి మేళం, వాయిద్యాల నడుము శ్రీనివాస పద్మావతి పరిణయంను వాస్త్రోక్తంగా న్విహించారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్ల రోహిత్‌రావు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారిని పల్లకిలో పుర వీధుల్లో ఊరేగించారు. భక్తుల గోవింద నామ స్మరణతలతో ఆలయం మారుమ్రోగిపోయింది. ఆలయ ధర్మకర్త ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఆదివారం 108 కలశాలతో శతఘుటాభిషేకం, అలంకరణ, చక్రస్నానం, అర్చనలు, సాయంత్ర దేవతోద్యాసనము, ద్వాదశారాధన, సప్తావరణాలు, ధ్వజారోహణం తదితర కార్యక్రమాలు జరగనున్నట్లు కమిటీ బృందం తెలిపారు. రుత్వికులు సన్మారం, భక్తులకు మహదావీర్వచనం, మంగళ స్నానాలతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, కౌన్సిలర్లు లింగం, లక్ష్మీనారాయణగౌడ్, సమీయోద్దీన్, నాయకులు మధు, ముత్యంగౌడ్, ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు కంచి మధుసూన్, సభ్యులు నాగరాజు, కాశీనాథ్, వెంకన్న, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



శ్రీ శ్రీనివాస పద్మావతి కళ్యాణ మహోత్సవం దృశ్యం

# బడిబాటను విజయవంతం చేయాలి

**అమ్మ ఆదర్శ పాఠశాల్లో పనులు పూర్తి చేయాలి.. అధికారులకు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సూచన**

**పుల్కల్, జూన్ 1, ప్రభాతవార్త:**

బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, బడిఈడు చిన్నారులందరూ ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సూచించారు. శనివారం మండల పరిధిలోని సుల్తాన్‌పూర్, పరఫ్‌పల్లి గ్రామాలను కలెక్టర్ సందర్శించి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో కొనసాగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థు సంఖ్య పెరిగేలా ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని, తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలన్నారు.

పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారే ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల విద్యా బోధన చేస్తుంటారని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను ఆర్జిస్తే తల్లిదండ్రులపై ఆర్థికభారం పడకుండా ఉంటుందని, ప్రభుత్వమే విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, డ్రెస్సులు, భోజనం అందిస్తుందని గుర్తు చేశారు. ఆయా పాఠశాల్లో అమ్మ ఆదర్శ పాఠశాల పథకంలో చేపట్టిన మరమ్మతు పనులు విద్యా సంవత్సం ఆరంభం నాటికి పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తల్లిదండ్రులకు వివరించారు పాఠశాలల ఆవరణలో పచ్చదనం ఉట్టిపడేలా, పరిశుభ్రత పాటించాలని కలెక్టర్ వివరించారు.

ఈ కార్యక్రమంలొ ఆర్‌డిఓ పాండు, తహసీల్దార్, ఉపాధ్యా యులు, విద్యాధికారులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



సుల్తాన్‌పూర్‌లో అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

## కిరాణా షాపుల్లో పోలీసుల ఆకస్మిక తనిఖీలు

**తనిఖీల్లో పట్టుబడిన నిషేధిత పదార్థాలు..కేసు నమోదు**

**హుస్నాబాద్, జూన్ 1, ప్రభాతవార్త :** పట్టణంలోని పలు కిరాణా షాపులలో శనివారం సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ అధికారులతో పాటు స్థానిక ఎస్ఐ తోట మహేష్ ఆధ్వర్యంలో అకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో మల్లెచెట్టు చౌరస్తాలోని ఉమామహేశ్వరీ కిరాణంలో ప్రభుత్వం నిషేదించిన గుట్కా,అంబర్,బ్లూబుల్,ఈడి,బ్లాక్,ప్యారిస్ సిగరేట్‌ల విలువ 9వేలు విలువ చేసే పదార్థాలను పట్టుకున్నారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కిరాణా షాపు యజమాని తన షాపులో ప్రభుత్వం నిషేదించిన పదార్థాలు విక్రయిస్తున్నారని సమాచారం రావడంతో ఈ దాడులు నిర్వహించినట్లు సూచించారు.నిందితునిపై కేసు నమోదు చేసి పరిశోదన సాగిస్తున్నట్లు ఎస్ఐ మహేష్ వివరించారు.టాస్క్‌ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ జిల్లాలో పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ దాడులు నిర్వహిస్తున్నామన్నారు.జిల్లా వ్యాప్తంగా ఎవరైనా ప్రభుత్వ నిషేదిక కార్యక్రమాలకు పాల్పడినా పిడిఎస్ రైస్,అక్రమ ఇసుక రవాణా, జూదం, గ్యాంగింగ్‌లాంటి వ్యవహారాలు నిర్వహించినా వెంటనే 8712667445,8712667446,8712667447 నంబర్లకుసమాచారం అందించాలన్నారు.సమాచారం ఇచ్చినవారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.



కిరాణా షాపులో పట్టుబడ్డ నిషేదిత పదార్థాలతో పోలీసులు

## ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో జీవించాలి : సునీతా రెడ్డి



తాడ్‌బండ్ హన్‌మాన్ దేవాలయంలో పూజలు చేస్తున్న పట్నం సునీతా రెడ్డి

**కంటోన్మెంట్,జూన్ 1 ప్రభాతవార్త:** ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో ఆరోగ్యంగా జీవించాలని మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి తెలిపారు. హన్‌మాన్ జయంతిని పురస్కరించుకొని కంటోన్మెంట్ తాడ్‌బండ్ హన్‌మాన్ దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మర్రి అమరేందర్ రెడ్డి, బద్ధం బల్వంత్ రెడ్డి,సదానంద్, మారుతీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి వేడుకల్లో ఈటెల రాజేందర్



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఈటెల రాజేందర్

**పేట్ బషీరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త**

హనుమాన్ జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి వెంకటేశ్వర కాలనీ వెస్ట్, జైరాం నగర్‌లలో ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు మాజీ మంత్రి, బీజేపీ మల్కాజ్‌గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్, బీజేపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై ఆంజనేయ స్వామిని దర్శించుకుని, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సింహారెడ్డి, సతీష్ చక్రవర్తి, కృష్ణవేణి, నార్లకంటి దుర్గయ్య, నార్లకంటి ప్రతాప్, సాయిలు, శ్రీను ముదిరాజ్, శ్రీకాంత్ రెడ్డి, మహేష్‌గౌడ్, బాబీ నీలా, వర్మ, శ్రవణ్, శివ, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ డెలివరి కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

**సైఫాబాద్, జూన్ 1 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో గత కొన్ని సంవత్సరాలుగా ఇండియన్, హెచ్‌పి, భారత్ ఏజెన్సీలలో పని చేస్తున్న గ్యాస్ డెలివరి కార్మికులకు యాజమాన్యాలు కనీస వేతనాలు చెల్లించకుండా దోచుకుంటున్నాయని ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్ ఆరోపించారు. కార్మికులకు న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులు తమ సొంత వాహనాలపైన గ్యాస్ సిలీండర్లను సరఫరా చేస్తున్నారని ఏజెన్సీలు ఒక్క రూపాయి కూడా వేతనం చెల్లించకపోవడంతో వినియోగదారుల నుంచి కొంత డబ్బులు వసూలు చేసుకుంటూ పొట్ట పోసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని అన్ని గ్యాస్ ఏజెన్సీలకు అసోసియేషన్ ఉండగా కార్మికులకు యూనియన్ ఉండరాదని, కక్షగట్టి వేదింపులకు గురిచేయడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. గ్యాస్ ఏజెన్సీలకు కేంద్ర ప్రభుత్వం ప్రతి సిలీండర్‌కు 33 రూపాయల 43 పైసలు కార్మికునికి చెల్లిస్తున్నదని, గ్యాస్ ఏజెన్సీ దారులు కార్మికులకు ఆ డబ్బులు చెల్లించకుండా వినియోగదారుల నుంచి వసూలు చేసుకోమని చెప్పడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. కార్మిక శాఖ, సివిల్ సప్లయి శాఖ తక్షణమే జోక్యం చేసుకుని డెలివరీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## రానున్న రోజుల్లో ఫీస్ట్‌బాల్ పోటీలకు క్రేజ్ : జంపనప్రతాప్



బోయిన్‌పల్లిలో ఫీస్ట్‌బాల్ పోటీలను ప్రారంభిస్తున్న జంపనప్రతాప్

**కంటోన్మెంట్,జూన్ 1 ప్రభాతవార్త:** రానున్న రోజుల్లో ఫీస్ట్‌బాల్‌కు ప్రత్యేక క్రేజ్ పెరుగుతుందని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు, ఫీస్ట్‌బాల్ అసోసియేషన్ చైర్మన్ జంపనప్రతాప్ తెలిపారు. తెలంగాణ ఫీస్ట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం బోయిన్‌పల్లి క్రీడా మైదానంలో నిర్వహించిన 3వ ఇంటర్ డిస్టిక్ జిల్లా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ పోటీల్లో తెలంగాణలోని 15 జిల్లాల నుంచి 15 జట్లు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. ప్రతిభకనబర్చిన క్రీడాకారులకు దృవీకరణ పత్రాలు, మెడల్స్‌ను అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు జగన్‌మోహన్ గౌడ్, కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ కార్యదర్శి ప్రభుకుమార్ గౌడ్, ఉపాధ్యక్షులు భరత్, అజిత్, శ్రీకాంత్, వర, పవన్ తదితరులు పాల్గొన్నారు.

### కలుషిత మంచినీటి సరఫరాకు చర్యలు : ప్యారసాని శ్యామ్

**కంటోన్మెంట్,జూన్ 1 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ 7వ వార్డు పరిధిలోని వివిధ కాలనీలు, బస్తీలలో తాగునీటిలో మురుగునీరు కలుషితం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని కంటోన్మెంట్ బోర్డు మజీ సభ్యుడు ప్యారసాని శ్యామ్‌కుమార్ తెలిపారు. శనివారం ఆయన తిరుమలగిరి చౌరస్తా, గన్‌రాక్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తాగునీటిలో మురుగునీరు కలుషితం అవుతుందని స్థానికులు ఆయన దృష్టికి తెచ్చారు. తాగునీటిలో మురుగునీరు కలుషితం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని కంటోన్మెంట్ బోర్డు జలమండలి అధికారి శషాంక్ దృష్టికి తెచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు రుక్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు సీనియర్ నేషనల్ త్రోబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఆహ్వానం



స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు సన్మానిస్తున్న సత్యంశ్రీరంగం

**కెపిహెచ్‌బి కాలనీ, జూన్ 1, ప్రభాతవార్త**

జూన్ 6 నుంచి 8 వరకు జరిగే 47వ సీనియర్ నేషనల్ త్రోబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలకు హాజరు కావలసిందిగా కోరుతూ తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు టీపీసీసీ నాయకులు డాక్టర్ సత్యం శ్రీరంగం ఆహ్వాన పత్రం శనివారం అందజేశారు. గడ్డం ప్రసాద్ కుమార్‌కి వారి అధికారిక నివాసంలో కలిసి హైదరాబాద్ హయత్ నగర్‌లోని వర్డ్ అండ్ డీడ్ ఎడ్యుకేషనల్ అకాడమీలో జూన్ 6 నుంచి 8 వరకు జరిగే 47వ సీనియర్ నేషనల్ త్రోబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలకు హాజరు కావలసిందిగా తెలంగాణ త్రోబాల్ అసోసియేషన్ అధ్యక్షులు, ఆర్గనైజింగ్ చైర్మన్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం విజ్ఞప్తి చేశారు.



సుబ్రమణ్య స్వామి దేవాలయంలో పూజలు చేస్తున్న కార్పోరేటర్ కొంతం దీపిక



1వ వార్డు జయనగర్‌లో పూజలు చేస్తున్న జంపన



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కొలన్ శ్రీనివాస్‌రెడ్డి



ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కార్పోరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి



పూజలు నిర్వహిస్తున్న భక్తులు

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**మోండా డివిజన్‌లో**

**కంటోన్మెంట్,జూన్ 1 ప్రభాతవార్త:** హన్‌మాన్ జయంతిని పురస్కరించుకొని శనివారం మోండా డివిజన్‌లోని మారేడ్‌పల్లి సుబ్రమణ్య స్వామి దేవాలయం భక్త హన్‌మాన్ దేవాలయం, మోండా మార్కెట్‌లోని పంచముఖి హన్‌మాన్ దేవాలయంలో నిర్వహించిన హన్‌మాన్ జయంతి వేడుకలకు మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ దేవాలయాల్లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను ఆమె ప్రారంభించారు.

**జయనగర్‌లో**

కంటోన్మెంట్ 1వ వార్డు జయనగర్ కాలనీలో ప్రసిద్ధిగాంచిన శ్రీ శివసాయిరామ్ దేవాలయం 19వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం గోపూజా, గణపతి పూజా, అఖండ దీపారాధన, రుద్రాభిషేకం వంటి ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అజిత్, శ్రీకాంత్, వర, పవన్ తదితరులు పాల్గొన్నారు.

**నిజాంపేట్‌లో**

**నిజాంపేట్, జూన్ 1, ప్రభాతవార్త :** హనుమాన్ జయంతి సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మంజీర వాటర్ ట్యాంక్ సమీపంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో గల భక్తాంజనేయ స్వామిని అలాగే నిజాంపేట్ బస్‌స్టాప్ సమీపాన గల శ్రీ అభయాంజనేయ స్వామి వారిని ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్‌రెడ్డి దర్శించుకున్నారు. ఇరు ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డిని శాలువాతో సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంగా శ్రీనివాస్‌రావు, మామిళ్ళపల్లి శ్రీనివాస్, వంశీ, కొలన్ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కుత్బుల్లాపూర్ గ్రామంలో**

పేట్ బషీరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త : 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో, శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం శ్రీ హనుమాన్ భక్తమండలి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి ఉత్సవాలకు రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం .ప్రతాప్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీ ఆంజనేయస్వామి ప్రజలందరికీ శక్తిని, ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నానన్నారు.కార్యక్రమంలో శ్రీ హనుమాన్ భక్తమండలి కార్యవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**మల్లాపూర్,నాచారం డివిజన్లలో**

**నాచారం, జూన్ 1 ప్రభాతవార్త:** హనుమాన్ జయంతిని పురస్కరించుకొని శనివారం నాచారం, మల్లాపూర్ డివవిజన్లలో ఉన్న ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో అభిషేకాలు నిర్వహించారు. ఆంజనేయుడిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. న ెహ్రూనగర్ కాలనీలోని శ్రీఆంజనేయ స్వామిని మల్లాపూర్ కార్పోరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పైళ్ల ప్రవీణ్, శ్రీనివాస్, గణేష్, రాంచందర్, సబితా, రఘు పాల్గొన్నారు.

**వివేక్‌నగర్‌లో**

**చిక్కడపల్లి, జూన్ 1ప్రభాతవార్త:** వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శనివారం హనుమాన్ జయంతి వేడుకలు శనివారం భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఆలయం కార్య నిర్వహణాధికారి మాచర్ల దేవనాథం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా స్వామివారికి సింధూర అభిషేకం, మన్యుసూక్త పంచామృత క్షీరాభిషేకం, ఆకుపూజ, వడమాల వంటి సేవా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. పెద్దసంఖ్యలో హాజరైన భక్తులతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులకు కలగకుండా దేవాలయం నిర్వాహకులు నిర్వాహకులు ఏర్పాట్లు తీర్థప్రసాదాలను అందించారు. అంతకుముందు ఆలయాన్ని బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయకుమార్ తదితరులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయం అర్చకులు కందాళ వెంకటాద్రి, కె.కృష్ణమూర్తి, ఎస్‌బివిఎస్.ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ విలువల ఆధారంగా పుస్తకాలు మరిన్ని రావాలి

**-ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విశ్రాంత ప్రధాన కార్యదర్శి ఎల్వీ.సుబ్రహ్మణ్యం**



మేలుకొన్న జ్ఞాపకాలు' పేరుతో రూపొందించిన ఈ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న పూర్వ ప్రధాన కార్యదర్శి ఎల్వీ.సుబ్రహ్మణ్యం, చిత్రంలో ఎమ్మెల్యేలు జి.వివేక్, జి.వినోద్, పి.వి.రమణకుమార్ తదితరులు

**చిక్కడపల్లి, జూన్ 1 ప్రభాతవార్త:**

కుటుంబ విలువలు, మానసంబంధాలు అంశాల ఆధారంగా పుస్తకాలు మరిన్ని రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విశ్రాంత ప్రధాన కార్యదర్శి ఎల్వీ.సుబ్రహ్మణ్యం అన్నారు. శనివారం రాత్రి బాగ్‌లింగంపల్లిలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కళాశాలలో తురగా ఫౌండేషన్, సాధన ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత స్వర్గీయ పోతరాజు శ్రీరామారావు రచించిన 'కథానికలు, వ్యాసాలు, ఆకాశవాణి' ప్రసంగాల సంకలనాలతో రూపొందించిన పుస్తకావిష్కరణ సభ చెన్నూరు ఎమ్మెల్యే, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ జి.వినోద్ అధ్యక్షతన జరిగింది. 'మేలుకొన్న జ్ఞాపకాలు' పేరుతో రూపొందించిన ఈ పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఎల్వీ.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కుటుంబ విలువలు, మానవ సంబంధాల గురించిన అమూల్యమైన విషయాలు ఈ పుస్తకంలో నిక్షిప్తమై ఒకనాటి కథలను సంకలనంగా ప్రచురించడం అనేది పితృరుణం తీర్చుకోవడం వంటిదన్నారు. పుస్తకపఠనం పట్ల ఆసక్తి సమాజంలో సన్నగిలిపోతోందని భావిస్తున్న తరుణంలో ఇటువంటి పుస్తకావిష్కరణలు, సభలు జరగడం పాత కథలను తిరిగి ప్రచురించి ప్రజాబాహుళ్యంలోకి తీసుకురావడం మంచి సంప్రదాయమన్నారు. చెన్నూరు ఎమ్మెల్యే, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ జి.వివేక్ మాట్లాడుతూ మానవ సంబంధాల్లో విలువలను జ్ఞాపకాలుగా నెమరు వేసుకుని భవిష్యత్తు తరాలకు అందించడం ఎంతో అవసరమన్నారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విద్యాసంస్థల కార్యదర్శి జి.వినోద్ మాట్లాడుతూ రచయితతో తనకున్న చిరకాలపు అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. యువభారతి వ్యవస్థాపక సమన్వయకర్త, అధ్యాపకుడు డాక్టర్ వంగపల్లి విశ్వనాథం మాట్లాడుతూ అర్థవంతమైన జీవితం జీవించడం అనేది ఎంతో అత్యవసరమని అన్నారు. ఇందుకు పోతరాజు శ్రీరామారావు ఆచరణాత్మకంగా ఈ విషయాన్ని జీవించి చూపారన్నారు.కార్యక్రమంలో సాధన ట్రస్ట్, తురగా ఫౌండేషన్ వ్యవస్థాపక ట్రస్టీ పి.వి.రమణకుమార్, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పదవ తరగతి టాపర్‌కి నగదు ప్రోత్సాహకం అందించిన బిజెవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్ యాదవ్



ఛార్మికకు నగదు ప్రోత్సాహకాన్ని అందిస్తున్న కుమార్ యాదవ్

**కెపిహెచ్‌బి కాలనీ, జూన్ 1, ప్రభాతవార్త**

ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ ప్రాంతానికి చెందిన ఎస్ మురళీ కృష్ణ కుమార్తె ఛార్మిక షంషీగూడ ప్రభుత్వ పాఠశాలలో చదివి పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించి టాపర్‌గా నిలిచింది. ఈ విషయాన్ని తెలుసుకున్న బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ విద్యార్థినిని శాలువాతో సన్మానం చేసి నగదు ప్రోత్సాహకాన్ని అందించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మాయిలు చదువు అవనికే అందం అన్నారు. అమ్మాయిల చదువుల శాతం పెంచడం కోసం భారత ప్రధాని నరేంద్రమోడీ బేటి బచావో, బేటి పడావో అనే కార్యక్రమాన్ని తీసుకొచ్చారన్నారు. పేద కుటుంబానికి చెందిన ఛార్మిక అరకొర వసతులతో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదివి మెరిట్ సాధించడం తల్లిదండ్రులకు గర్వకారణం అన్నారు. పిల్లలందరూ చెడు అలవాట్లకు అలవాటు పడకుండా చదువులలో రాణించడానికి తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. అలాగే భవిష్యత్తులో కూడా డివిజన్‌లో ప్రభుత్వం పాఠశాలలో చదివి టాపర్‌గా నిలిచే విద్యార్థులందరికీ ప్రోత్సాహకాలను అందిస్తామన్నారు.

# నాట్యానికి స్వరజతుల సంగీతం అవసరం

**-రాష్ట్ర ఖజానా లెక్కల శాఖ ఉపసంచాలకురాలు జి.వసుంధర**





భారతీయ శాస్త్రీయ నృత్య, సంగీత రీతుల ప్రసంగ పరంపర' కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించిన దృశ్యం

**చిక్కడపల్లి, జూన్ 1 ప్రభాతవార్త:**

నాట్యానికి, నాట్యరూపకాలకు స్వజతుల మిళితమైన సంగీతం అవసరమని రాష్ట్ర ఖజానా లెక్కల శాఖ ఉపసంచాలకురాలు జి.వసుంధర అన్నారు. శనివారం ప్రముఖ సాంస్కృతిక సంస్థ నవ్యనాటక సమితి 65వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని 'భారతీయ శాస్త్రీయ నృత్య, సంగీత రీతుల ప్రసంగ పరంపర' పరిశోధనాత్మక ప్రసంగాల కార్యక్రమం త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో సమితి అధ్యక్షుడు వేమరాజు విజయకుమార్, సమన్వయకర్త నిష్టల సుధామాల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర సంగీత నాటక అకాడమి ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ యువ పురస్కారగ్రహీత శ్వేతాప్రసాద్ 'నృత్యసంగీతం' అంశంపై సోదహారాన ప్రదర్శనా సహిత ప్రసంగం చేశారు. జి.వసుంధర మాట్లాడుతూ నాట్యానికి సంగీతం ప్రాణమని, నృత్యానికి భావయుక్తంగా శాస్త్రీయ బాణిలో పాటపాడవలసి ఉంటుందని సుధామాల వివరించారు. శ్వేత ప్రసాద్ తన ప్రసంగంలో నర్తకులు తాము చేస్తున్న నాట్య అంశాలకు సంబంధించిన సాహిత్యాన్ని అర్థం చేసుకున్నప్పుడు నాట్య రసభరితం అవుతుందని, జయదేవుని అష్టపదులు, దీక్షితార్ కృతులు, త్యాగయ్య కీర్తనలు గురించి వివరించారు. సంగీత క్షీరసాగరం స్థాపకుడు ఆనంద్‌మోహన్, తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవేంకటేశ్వర వేదాంతవర్ధిని కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్ నండూరి విద్యారణ్య స్వామి, నృత్యగురువులు నిష్టల సుధామాల, డాక్టర్ ఇందిరా హేమ, వి.వాణీ రమణ, శ్రీలత నారపదాసు తదితరులు పాల్గొన్నారు.

## పండుగలు సనాతన ధర్మానికి ప్రతీకలు

**-టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు సాయిబాబా**

**చిక్కడపల్లి, జూన్ 1 ప్రభాతవార్త:**



అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న పి.సాయిబాబా,పలున బాల్‌రాజ్‌గౌడ్

పండుగలు ప్రాచీన సనాతన ధర్మానికి, సంప్రదాయానికి ప్రతీకలుగా నిలుస్తాయని టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు పి.సాయిబాబా అన్నారు. శనివారం చిక్కడపల్లి శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం వీధిలో హనుమాన్ భారీ విగ్రహం వద్ద బాలాజి భక్త సమాజం,స్థానిక మాజీ కార్పొరేటర్, టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పలున బాల్‌రాజ్‌గౌడ్, రామ్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు డి.చంద్రమోహన్‌గౌడ్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించిన అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని సాయిబాబా ప్రారంభించారు. పండుగలను భక్తి శ్రద్దలతో, సంప్రదాయలతో జరుపుకోవాలన్నారు. హిందూధర్మాన్ని పరిఢవిల్లాలంటే ఇటువంటి పండగలను జరుపుకోవడం వల్లనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు రమేశ్, సాగర్ నాయుడు, శివ పాల్గొన్నారు.

## నిబద్ధతతో విధుల నిర్వాహణతో ఉత్తమ ఫలితాలు

**-ఎక్జిక్యూటివ్ ఇంజనీరు కృష్ణచైతన్య**

**కుత్బుల్లాపూర్, జూన్ 1 ప్రభాతవార్త**

వృత్తిపట్ల అభిమానంతో పాటు బాధ్యతాయుతంగా పనిచేసే క్రమశిక్షణ ఏస్థాయి ఉద్యోగినైనా గుర్తింపు లభించేలా చేస్తుందని కుత్బుల్లాపూర్ సర్కిల్ ఎక్జిక్యూటీమ్ ఇంజనీరు కృష్ణచైతన్య అన్నారు. గ్రేటర్‌హైదబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కుత్బుల్లాపూర్ సర్కిల్ ఎక్జికూటీవ్ ఇంజనీరుగా 2018లో చేరిన ఆయన సుమారు ఆరేళ్లు ఎక్జిక్యూటీమ్ ఇంజనీరుగా బాధ్యతలు నిర్వహించి పదవీవిరమణ చేశారు. మొత్తం 61సంవత్సరాల ఉద్యోగ ప్రస్థానంలో ఎదుర్కొన్న సమస్యలు, సవాళ్లను ఆయన తోటి ఉద్యోగులు, కార్మికులతో కలిసి పంచుకున్నారు. మంత్రులు, ఎంఎల్ఎలతో పాటు వివిధస్థాయి ఉన్నతాదికారుల వద్ద వారివారి స్వభావాన్ని బట్టి పనివిధానాన్ని అలవర్చుకోవడం ద్వారా ఉత్తమ ఫలితాలను సాధించినట్లు తెలిపారు. ప్రజల సమస్యలపై పూర్తి అవగాహణతో పాటు ఎప్పటిసమస్యకు అప్పటి తక్షణ నిర్ణయాలద్వారా సమస్య చిన్నదిగా వున్నప్పుడే దృష్టి కేంద్రీకరించి పరిష్కారానికి కృషిచేయాలని దీనిద్వారా ప్రజలకు, ఇటు అధికారులకు ఉపశమనం కలుగుతుందన్నారు. వికారాబాద్‌లో తాను మొదటిపోస్టు తీసుకున్నప్పటినుండి పదవీ విరమణ చేసేవరకు ఎంతోమంది మంత్రులు, శాసనసభ్యులు, ఉన్నదికారుల సూచనలు, సలహాలమేరకు పనిచేస్తూనే కొన్ని సందర్భాలతో కీలకనిర్ణయాలద్వారా సమస్య పరిష్కారానికి తీసుకునే నిర్ణయాలను విని అభినందించేవారని ఇలాంటి కీలకనిర్ణయాత్మక శక్తిగా ఎదిగే అవకాశం వుంటుందన్నారు.ఈసందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ సూపరింటెండెంట్ ఇంజనీరు చిన్నారెడ్డి, కుత్బుల్లాపూర్ సర్కిల్ తోపాటు గాజులరామారం సర్కిల్‌ల్లకు చెందిన కాంట్రాక్టర్లు,ఇంజనీరింగ్ విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొని ఎగ్జికూటీవ్ ఇంజనీరుగా పదవీవిరమణ చేసిన కృష్ణచైతన్యకు ఘనంగా వీడ్కోలు పలికారు.

### పేద ప్రజలకు మంచి వైద్యాన్ని అందించాలి : మంత్రి దామోదర రాజనర్సింహ

**జీడిమెట్ల, జూన్ 1, ప్రభాతవార్త**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం మహాదేవపురంలో లలిత 100 బెడ్ మల్టీ ఫెసిలిటీ హాస్పిటల్‌ను శనివారం రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సిలరాపు దామోదర రాజనర్సింహా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కొలన్ హన్మంత్‌రెడ్డి, జంట సర్కిళ్ల కార్పొరేటర్లు రావుల శేషగిరి, కొలుకుల జగన్, మంత్రి సత్యానారాయణ, గుడిమెట్ల హేమలత సురేష్‌రెడ్డి, టీపీసీసీ ప్రతినిధి సొంటిరెడ్డి పున్నారెడ్డి, వైఎఫ్సీఏ అధ్యక్షులు దంపబోయిన శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ చేవేళ్ల ఇంచార్జీ భీమ్ భరత్‌ల చేతుల మీదుగా ఘనంగా శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహా మాట్లాడుతూ స్థానిక ప్రజలకు అందుబాటులో ఒకమంచి ఆసుపత్రి ఉంచాలనే లక్ష్యంతో లలిత హాస్పిటల్ వారు గాజులరామారం మహాదేవపురంలో అత్యాధునిక పరికరాలతో అనుభవజ్ఞులైన వైద్యులతో ఇంత పెద్ద ఆసుపత్రినీ ప్రారంభించడం ఎంతో సంతోషకరమని అన్నారు. పేద ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా తక్కువ ఫీజులను తీసుకుని మంచి వైద్యాన్ని అందించాలని ఆయన ఆసుపత్రి యాజమాన్యానికి సూచించారు. ఈ కార్యక్రమంలో కాస్తూరి బాలరాజ్, విజయ్‌రామిరెడ్డి, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, దరువు అంజన్న, ఎస్.సంజీవరెడ్డి, లలిత హాస్పిటల్ సీఈఓ హరీష్‌రెడ్డి, ఎండీ వై.యాదగిరిరెడ్డి, కోఆర్డినేటర్ పట్నాల జానకిరామయ్యలు పాల్గొన్నారు.

## మల్కాజ్‌గిరిలో సునీత మహేందర్‌రెడ్డి విజయం తథ్యం

**-టిపిసిసి అధికార ప్రతినిధి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**కెపిహెచ్‌బి కాలనీ, జూన్ 1, ప్రభాతవార్త**

మల్కాజ్‌గిరిలో పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్‌రెడ్డి విజయం తథ్యమని టీపీసీసీ అధికార ప్రతినిధి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల లెక్కింపు ఈ నెల 4వ తేదీన నిర్వహించనున్న దృష్ట్యా శనివారం మల్కాజ్‌గిరి పార్లమెంట్ పరిధిలో మేడ్చల్, మల్కాజ్‌గిరి, కూకట్‌పల్లి, కంటోన్మెంట్, ఉప్పల్, ఎల్‌బి నగర్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల నుంచి కౌటింగ్ ఏజెంట్లుగా వెళ్తున్న వారికి అవగాహన సమావేశాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేదర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో పార్లమెంట్ ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, కుత్బుల్లాపూర్, ఉప్పల్, కూకట్‌పల్లి నియోజకవర్గాల ఇంచార్జీలు కొలన్ హన్మంత్‌రెడ్డి, మందుమల పరమేశ్వర్‌రెడ్డి, బండి రమేష్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నర్సారెడ్డి భూపతిరెడ్డి, చీఫ్ ఎలక్షన్ ఏజెంట్లు లక్ష్మికాంత్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, వెంకట్ యాదవ్‌లు పాల్గొన్నారు.

## సేవాగుణాన్ని ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలి

**చిక్కడపల్లి, జూన్ 1 ప్రభాతవార్త:**

ప్రతి ఒక్కరు సేవాగుణాన్ని అలవర్చుకోవాలని చిక్కడపల్లి పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఏరుకొండ సీతయ్య, బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్, బిఆర్‌ఎస్ నేత ముఠాజైసింహ అన్నారు. శనివారం వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం ఆవరణలో హనుమజ్జయంతి సందర్భాన్ని పురస్కరించుకుని ప్రముఖ సంఘసేవకులు పి.రోహిత్ కుమార్, రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు. కార్యక్రమంలో సినీనటులు మాణిక్, వివిధ పార్టీల నాయకులు ఆకుల శ్రీనివాస్, గణేష్, జానకీ సుధాకర్, శ్యామ్‌సుందర్, రవిశంకర్‌గుప్త, ఎర్రం శ్రీనివాస్‌గుప్త, రాకేశ్‌కుమార్, గుండు సురేందర్, జైయువసేన అధినేత శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అన్నిదానాలలో కంటే అన్నదానం ఎంతో గొప్పదన్నారు. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారిని ప్రోత్సహించాలన్నారు.

## అమరువీరుల త్యాగలు మారవలేనివి

**అత్తాపూర్ మే1,ప్రభాతవార్త :**

తెలంగాణ అంటేనే పోరాటాల గడ్డని రాష్ట్ర సాధనలో అమరువీరుల త్యాగల మారవలేనివని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు.శనివారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దశాబ్ధి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా గన్‌పార్క్ వద్దకు బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున క్యాండిల్ ర్యాలీని నిర్వహించారు.ఈ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కెటిఆర్‌తో కలిసి గన్‌పార్కు వద్ద తెలంగాణ అమరవీరుల స్థూపాని కి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...తెలంగాణ సాధనలో మరణించిన అమరువీరులను మనం గుర్తు చేసుకోవడం మన బాధ్యతని వారి ప్రాణ త్యాగం వల్లేనే తెలంగాణ రాష్ట్ర ఏర్ప డిందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర కోసం మాజీ సిఎం కెసిఆర్ ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు.బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ధి ఉత్సవాలను ఘనంగా నిర్వహించబోతున్నామని ప్రతి ఒక్కరూ ఉత్సవాల్లో భాగస్వాములు అయ్యి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్య క్రమంలో నియోజకవర్గంలో నాయకులు పాల్గొన్నారు.

## సంగీత నత్యసమ్మేళనంతో మానసిక మనోల్లాసం

**నాంపల్లి, జూన్ 1 ప్రభాతవార్త :**

నేటి యాంత్రిక జీవితంలో విద్యార్థులకు మానసిక వికాసానికి, మనోల్లాసానికి, చైతన్యానికి భారతీయ శాస్త్రీయ సంగీత నృత్యకళలు ఎంతగానో తోడ్పడుతా యని తెలంగాణ రాష్ట్ర రోడ్స్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ మల్‌రెడ్డి రామ్ రెడ్డి అన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు, నృత్యకళలు శారీరక దృఢ త్వానికి, పట్టుదల, దీక్ష, సాహసాలకు నెలవుగా నిలబడతాయని రైతుసేవ సహకార సొసైటీ బ్యాంక్ డైరెక్టర్ కొత్తపల్లి జైపాల్‌రెడ్డి అన్నారు. శ్రీ రాగరమ్య కల్చరల్ సోషల్ యాక్టివిటీస్ ఆర్గనైజేషన్ 200మంది చిన్నారులను ఆకర్షించి ప్రోత్సహించే విధంగా మల్లియలారా మాలికలారా శీర్షికతో సంగీత నృత్య సమ్మే ళనాన్ని ఏర్పాటు చేసి కళాప్రదర్శనలిప్పించడం హర్షదాయకమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవహక్కుల కమిషన్ విజయకుమార్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు రమ్యను ఎంతగానో ప్రశంసించారు. నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో శనివారం మధ్యాహ్నం నుండి రాత్రి వరకు కనువిందుగా సాగి న మల్లియలారా మాలికలారా సంగీత నృత్య సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మల్‌రెడ్డి రామ్‌రెడ్డి, విశిష్ట అతిథులు కొత్తపల్లి జైపాల్‌రెడ్డి, విజయ కుమార్, రమ్య తదితరులతో కలిసి నేడు అన్నమయ్య, రామదాసు, త్యాగరాజ కీర్తనలు, భారతీయ శాస్త్రీయ సంప్రదాయ జానపద నృత్యాలను పలు అంశాలతో ప్రదర్శించిన 200మంది చిన్నారి కళాకారులను, వారి గురువులను జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలతో ఘనంగా సత్కరించి ఎంతగానో అభినందించారు.



మాట్లాడుతున్న జహంగీర్

## రైతులను ఇబ్బందిపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**ములుగు, జూన్ 1 (ప్రభాతవార్త):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే రైతులకు కష్టాలు మొదలయ్యాయని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహ్మద్ జహంగీర్ పేర్కొన్నారు. శనివారం మండలకేంద్రమైన ములుగులో ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డితో కలిసి విలేకరులతో మాట్లాడారు. పది సంవత్సరాల కెసిఆర్ ప్రభుత్వంలో ఏ ఒక్క రైతుకు కష్టాలు కలిగించలేదన్నారు. నాణ్యమైన విత్తనాలు అందించడమే కాకుండా విస్తారంగా వర్షాలు పడి రైతులు సంతోషంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు కష్టాలు మొదలయ్యాయని, దాంతో పాటు వ్యవసాయ రైతులకు విత్తనాలు అందించలేని పరిస్థితిలో కాంగ్రెస్ ఉందని విమర్శించారు. నేడు జరగబోయే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవాలని, ప్రతి గ్రామంలో గ్రామ కమిటీ అధ్యక్షులు జెండా ఆవిష్కరించి సంబరాలు జరుపుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు లింగారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కొడూరు భూపాల్‌రెడ్డి, మైనార్టీ రాష్ట్ర యూత్ విభాగం ఉపాధ్యక్షుడు జుబేర్, సర్పంచ్ ఫోరం మాజీ అధ్యక్షుడు గంగిశెట్టి గణేష్‌గుప్త, రైతు సమితి మాజీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, రాజేందర్‌రెడ్డి, బాల్‌రెడ్డి, వీరేశం, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల ప్రారంభానికి ముందే ఏకరూప దుస్తులు



మహిళా సంఘం సభ్యులతో మాట్లాడుతున్న జయదేవ్‌ఆర్య

**జగదేవ్‌పూర్, జూన్ 1 (ప్రభాతవార్త):** పాఠశాలలు పునః ప్రారంభానికి ముందే విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తులను పూర్తి చేయాలని సిద్దిపేట జిల్లా డీఆర్‌డీఓ పిడి జయదేవ్‌ఆర్య అన్నారు. శనివారం జగదేవ్‌పూర్ మండల పరిధిలోని తీగుల్, పలుగుగడ్డ, మునిగడప గ్రామాల్లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థుల దుస్తుల కుట్టు పనులు జరుగుతుండగా ఆయన పరిశీలించారు. అదేవిధంగా చాట్లపల్లిలో అమ్మ ఆదర్శ పాఠశాల పనుల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫాం అందించడానికి కుట్టు పనుల నిమిత్తం మహిళా సంఘాలకు అప్పగించడం జరిగిందని, ఆ పనులు ఈనెల 5వ తేదీలోపు పూర్తి చేయాలని మహిళా సంఘాలకు సూచించారు. అదేవిధంగా మండలంలోని వివిధ పాఠశాలల్లో జరుగుతున్న మౌలిక సదుపాయాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. తదనంతరం గ్రామాల్లో జరుగుతున్న ఉపాధిహామీ పనులను పర్యవేక్షించి కూలీల సంఖ్య పెంచాలని, ఉపాధిహామీ కూలీలకు వేతనాలు త్వరలోనే వారి అకౌంట్లో జమ కావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జగదేవ్‌పూర్ ఎంపిడిఓ యాదగిరి, మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్‌వర్మ, పంచాయతీరాజ్ శాఖ ఏఈ దేవయ్య, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ డిసిసిబి సేవలు : ఎంపిపి



ఇంటింటికీ డీసీసీబీ సేవల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ శ్రీనివాస్

**పెద్దశంకరంపేట, జూన్1 ప్రభాతవార్త:** ఇంటింటికీ డీసీసీబీ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని పెద్దశంకరంపేట ఎంపీపీ జంగం శ్రీనివాస్, డీసీసీబీ బ్యాంకు మేనేజర్ కలీముద్దీన్‌లు అన్నారు. శనివారం పెద్దశంకరంపేటలోని డీసీసీబీ బ్యాంకులో ఇంటింటికీ డీసీసీబీ సేవల కార్యక్రమం, డిపాజిట్ల సేకరణ మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీసీసీబీ బ్యాంకు ద్వారా అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వీణసుభాష్‌గౌడ్, మాజీ సర్పంచి సత్యనారాయణ, పీఏసీఎస్ అల్లాదుర్గం చైర్మన్ దుర్గారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్లు చంద్రశేఖర్, తుకారాం, డీసీసీబీ బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు, మహిళా సంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 108 నారికేళ జలంతో ఆంజనేయస్వామికి అభిషేకం

**నర్సాపూర్ జూన్ 1, ప్రభాతవార్త :** పట్టణంలో పలు ఆలయాల్లో శనివారం శ్రీహనుమాన్ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. నర్సాపూర్‌లోని బస్టాండ్ హనుమాన్ ఆలయంలో, పెద్దచింతకుంట జల హనుమాన్ ఆలయంలో, శివ్వంపేట మండలంలోని చాకరి మెట్ల హనుమాన్ ఆలయంలో శ్రీ హనుమాన్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. నర్సాపూర్ బస్టాండ్ హనుమాన్ ఆలయంలో పూజారి గౌడిచర్ల హరిప్రసాద్‌శర్మ, ఆలయ ధర్మకర్త కుమ్మరి సంజీవ్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతిని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఆలయంలో శ్రీ ప్రసన్నాంజనేయస్వామికి ఉదయం గణపతి పూజ, గురు ప్రార్థన, అష్టోత్తర శత కలశార్చన 108 లీటర్ల నారీ కేళ జలం(కొబ్బరి నీళ్ళు) తో అభిషేకం, చందన లేపనం, అలంకరణ,సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం, హారతీ వంటి కార్యక్రమాలు భక్తులు నియమ నిష్టలతో, భక్తి శ్రధద్లతో నిర్వహించారు. బస్టాండ్ హనుమాన్ ఆలయంలో 108 నారికేళ జలంతో శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామికి అభిషేకం ప్రత్యేకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా భక్తులు, ప్రజలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అదేవిదంగ సాయంత్రం పల్లకీ సేవ ఊరేగింపు ఘనంగా నిర్వహించి పట్టణంలో ఊరేగించారు. రాత్రి ఈ ఆలయంలో నర్సాపూర్ భజన మండలి కళాకారులచే భజన కార్యక్రమం జరిగింది. ఈమేరకు భక్తులు ప్రజలుఅధిక సంఖ్యలో తరిలి వచ్చి శ్రీ పసన్నాంజనేయస్వామిని దర్శించుకొని ఆయన కృపకు పాత్రులయ్యారు. ఈకార్యక్రమంలో ఆలయ పూజారి వేద పండితులు హరిప్రసాద్‌శర్మ, ఆలయ ధర్మకర్త కుమ్మరి సంజీవ్, కుమ్మరి జ్ఞానేశ్వర్, వంజరి శ్రీనివాస్‌గోపాల్, సధానందం, పాముల రమేశ్, శేషుగౌడ్, నవీన్‌గుప్త, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దామరకుంటలో కళాకారులకు డప్పుల అందజేత

**మర్కుక్, జూన్ 1 (ప్రభాతవార్త):**

మండల పరిధిలోని దామరకుంట గ్రామానికి చెందిన బొల్లబోయిన ఐలయ్యయాదవ్ తన తండ్రి, మామ జ్ఞాపకార్థం గ్రామానికి చెందిన 24 మంది డప్పు కళాకారులకు శనివారం ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణయాదవ్ మాట్లాడుతూ తన మిత్రుడు ఐలయ్యయాదవ్ తండ్రి, మామ జ్ఞాపకార్థం డప్పులను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో వారి పేరుపై మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ గాయత్రి బాల్‌నర్సయ్య, మాజీ ఉపసర్పంచ్ ఆంజనేయులు, మాజీ సర్పంచ్ కృష్ణ, గజ్వేల్ ఏఎంసి మాజీ డైరెక్టర్ పత్తి బాబు, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మహేష్, డప్పు కళాకారులు పాల్గొన్నారు.

# గీతంలో డిజిటల్ పరీక్షల అమలుపై కార్యశాల

**పటాన్‌చెరు, జూన్ 1,ప్రభాతవార్త:**

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరబాద్‌లో జూన్ 1, 2024 డిజిటల్ పరీక్షల అమలుపై ఒక రోజు కార్యశాల నిర్వహించారు. పరీక్షల ప్రక్రియలో పాత పద్దతులను ఆదునీకరించడం, మానవ ప్రమేయాన్ని తగ్గించడం, విద్యార్థుల దుష్ప్రవర్తనను అరికట్టడం లక్ష్యంగా దీనిని ఏర్పాటు చేశారు. ఈ కార్యశాలకు ముఖ్య అతిధిగా బెంగళూరు అదనపు ఉపకులపతి, క్యాట్స్ ఇంచార్జి ప్రొఫెసర్ కెఎన్ఎస్ ఆచార్య హాజరయ్యారు. వివిధ ఇంజనీరింగ్ విభాగాల అధిపతులు, హ్యూమానిటీస్, బీ-స్కూల్ డైరెక్టర్లు, స్కూల్ ఆఫ్ సైన్స్ ఇంచార్జి ప్రిన్సిపల్, క్యాట్స్ బృందం, అతిథ్య విభాగం, పరీక్షల విభాగం, మానవ వనరుల విభాగాల ప్రతినిధులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. గీతం పరిక్షా ప్రక్రియ సంస్కరణలు సామర్థ్యం, పారదర్శకతను పెంపొందంచడానికి డిజిటల్ సాంకేతికతలను స్వీకరించడంపై వారు దృష్టి సారించారు. పరీక్షా ప్రక్రియ విధాన్నంతా పునర్ మూల్యాంకనం చేయడం, బయోమెట్రిక్ ద్వారా ప్రవేశం, క్యూఆర్ కోడ్, ప్రామాణికీకరణ వంటి డిజిటల్ సాంకేతికతలను పరిచయం చేయడం, మానవ ప్రమేయాన్ని తగ్గించడం వంటివి వాటి సాధ్యాసాధ్యాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. డిజిటల్ కెమెరా పర్యవేక్షణలో తరగతి గదులు, లెఫ్ట్ విడియో ఫిడ్ ట్రాకింగ్, మొబైల్ యాప్ ఆధారిత మద్దతు వంటి ప్రతిపాదిత డిజిటల్ సాంకేతికతలను అమలు చేయవలసి ఉంటుందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సాంకేతికతలను వినియోగించి పరీక్షలో నిర్వహన కోసం తరగతి గదుల కేటాయింపులో ఆటో మేట్ చేయడం, ఇన్విజిలేషన్ ప్రక్రియలను ట్రాక్ చేయడం, జవాబు పత్రాలను సురక్షిత నిల్వచేయడం వంటివి లక్ష్యంగా పెట్టుకున్నారు. అధ్యాపకులు విధులను ఆధునిక సాంకేతికత సాయంతో పర్యవేక్షించడం, హాజరును సులువుగా తీసుకోవడంతో పాటు పరీక్షల సమయంలో దుర్వినియోగాలను నివారించడానికి డిజిటల్ సాధనాలను ఉపయోగిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా సభ్యులు లేవనెత్తిన సందేహాలకు ప్రొఫెసర్ కెఎన్ఎస్ ఆచార్య తగిన జవాబులిచ్చి సమాధానపర్చారు. కార్యశాల చైర్ పర్సన్ ప్రొఫెసర్ ఎన్ సీతారామయ్య పర్యవేక్షణలో, ఈఈసీఈ విభాగధిపతి ప్రొఫెసర్ టి మాధవి సారథ్యంలో చీఫ్‌టెక్నాలజీ ఆఫీసర్(సీటీవో) జి.గోపాలక్రిష్ణ సమన్వయంతో ఈ వర్క్‌షాప్ విజయవంతంగా ముగిసింది. డిజిటల్ టెక్నాలజీలను స్వీకరించడం ద్వారా పరీక్షా ప్రక్రియను మెరుగుపరచ్చడానికి గీతం కట్టుబడి ఉంటుందని ఈ కార్యశాల నిర్వహణ ద్వారా చాటి చెప్పారు.



మాట్లాడుతున్న బెంగళూరు అదనపు ఉపకులపతి, క్యాట్స్ ఇంచార్జి ప్రొఫెసర్ కెఎన్ఎస్ ఆచార్య



మాట్లాడుతున్న సొసైటీ చైర్మన్ గుండు వెంకటరాములు

## బచ్‌వన్ భరోసాతో పిల్లలకు ఉచిత బీమా

**సిర్గాపూర్, జూన్ 1, ప్రభాతవార్త:** డిసిసిబి బ్యాంక్‌లో పిల్లల కొరకు బచ్‌వన్ భరోసా ఉచిత భీమా సౌకర్యాన్ని కల్పించినట్లు సొసైటీ చైర్మన్ గుండు వెంకట రాములు అన్నారు. శనివారం మండల కేంద్రమైన సిర్గాపూర్‌లో సహకార బ్యాంకులో ఏర్పాటు చేసిన సమావేశంలో చైర్మన్ పాల్గొని ప్రసంగించారు. 10 ఏళ్ల చిన్నారులకు భరోసా డిపాజిట్ పతకం కింద 2 లక్షల రూపాయల ఉచిత భీమ సౌకర్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. చిన్నారులకు ఖాతా తెరిపించాలని పోషకులకు సూచించార. కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ రవి, చంద్రశేఖర్, హనుమన్లు పాల్గొన్నారు.

## మహిళా సమాఖ్య భవనానికి ఫర్నీచర్ అందజేత

**జగదేవ్‌పూర్, జూన్ 1 (ప్రభాతవార్త):** సమాజ సేవే లక్ష్యంగా వివిధ రకాల సేవా కార్యక్రమాలు చేపడుతున్న తీగుల్ గ్రామ ఎల్లాగౌడ్ ట్రస్టు చైర్మన్ రంగా వెంకట్‌గౌడ్ శనివారం గ్రామ మహిళా సమాఖ్య భవనానికి తన తండ్రి జ్ఞాపకార్థం ఎల్లాగౌడ్ ట్రస్టు ద్వారా ఫర్నీచర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ తండ్రి జ్ఞాపకార్థం గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, సమాజ సేవే ఎల్లాగౌడ్ ట్రస్టు లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో మహిళా సంఘం సభ్యులు మున్నీ, పరమేశ్వరమ్మ, లక్ష్మి, సుజాత, అమీదా, బాలమణి, విఓఏలు రేణుక, కల్పన, రజిత పాల్గొన్నారు.

## రైతులకు రశీదు తప్పని సరిగా ఇవ్వాలి

**చిన్నశంకరంపేట, జూన్ 1,ప్రభాతవార్త:** విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా రశీదు ఇవ్వాలని మండల వ్యవసాయాధికారి లక్ష్మీ ప్రవిణ్ తెలిపారు. శనివారం మండలంలో ఆగ్రోస్, లక్ష్మి అగ్రి ట్రెడర్స్ విత్తన దుకాణాలను ఆయన సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ విత్తనాలను కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా బిల్లులో సంతకం తిసుకొని రశీదు ఇవ్వాలని, అలాగే రైతుల వివరాలను ఎప్పటికప్పుడు రిజిస్టర్‌లలో నమోదు చేయాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించే ధరలకే ఎరువులను విక్రయించాలని, లేకపోతే కఠిన చర్యలను తిసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## మంగల్‌పేట్ బస్టాండ్ నుంచే బస్సుల రాకపోకలు

**-ఆర్టీసి డిఎం మల్లేశయ్య**

**నారాయణఖేడ్ టౌన్, జూన్ 1, ప్రభాతవార్త:** ప్రయాణీకుల వినతి మేరకు నారాయణఖేడ్ జంట నగరమైన మంగల్‌పేట్ ఆర్టీసి బస్టాండ్ నుంచి బస్సుల రాకపోకలు సాగుతాయని స్థానిక ఆర్టీసి డిపో మేనేజర్ మల్లేశయ్య తెలిపారు. శనివారం డిపో అవరణలో మల్లేశయ్య స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ఇంత వరకు పట్టణంలోని రాజీవ్ కూడలి నుంచి బస్సుల రాకపోకలు కొనసాగినట్లు, రాజీవ్ చౌక్ వద్ద ఎండలో ఎండతూ వానకు తడుస్తూ, చలికి జడుస్తూ బస్సుల కొరకు వేచి ఉండాల్సి వచ్చేదని, మూత్ర శాలలు లేక, తాగు నీరు అందుబాటులో లేక ప్రయాణీకులు పాట్లు పడ్డారని, ప్రయాణీకుల పాట్లను పరిష్కరించేందుకు మంగల్‌పేట్ బస్టాండులో అన్ని వసతులు అందుబాటులో ఉన్నందున బస్సులను అక్కడి నుంచి రాకపోకలు జరిపించనున్నామన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**నారాయణఖేడ్ టౌన్, జూన్ 1, ప్రభాతవార్త:** రైతులకు నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మితే కఠిన చర్యలు తప్పవని ఆర్‌డిఓ అశోక్ చక్రవర్తి హెచ్చరించారు. శనివారం స్థానిక సిఐ శ్రీనివాస్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి శంకర్‌రెడ్డితో కలిసి పట్టణంలోని అన్నదాత ఫర్టిలైజర్ దుకాణాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్‌డిఓ మాట్లాడుతూ దుకాణాలో విత్తనాల స్టాకు రిజిస్టార్‌ను పరిశీలించారు. రైతులకు విత్తనాలు, ఎరువులు అమ్మితే విధిగా రశీదులను అందచేయాలని సూచించారు. నకిలీ విత్తనాలు అమ్మితే తమ దృష్టికి తేవాలని రైతులకు సూచించారు.

## పాత్రికేయుడిని బెదిరించిన బిజెపి కౌన్సిలర్ భర్త

**పటాన్‌చెరు, జూన్ 1,ప్రభాతవార్త:** బొల్లారం మున్సిపల్ పరిధిలో ఓ పార్కు కబ్జాపై కథనం రాసినందుకు ఓ పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయుడిని స్థానిక బిజెపి కౌన్సిలర్ భర్త శ్రీకాంత్‌రెడ్డి సదరు విలేకరిని అసభ్య పదజాలంతో బెదిరించారు. పాత్రికేయుడిపై బెదిరింపులకు దిగిన కౌన్సిలర్ భర్త శ్రీకాంత్‌రెడ్డిపై పాత్రికేయ నాయకులు మండిపడ్డారు. పాత్రికేయ బృందం అంతా కలిసి సిఐ గంగాధర్‌ను కలిసి కౌన్సిలర్ భర్త శ్రీకాంత్‌రెడ్డిపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.



గంప నాగేశ్వర్‌రావు నుంచి సర్టిఫికెట్ అందుకుంటున్న అరుణజోషి

## ఇంపాక్ట్ ఫౌండేషన్ సంస్థలో అవార్డు అందుకున్న అరుణజోషి

**నారాయణఖేడ్, జూన్ 1 ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన మలమంచి అరుణ జ్యోషి భర్త మోహన్ జోషి ఇంఫాక్ట్ ఫౌండేషన్ సంస్థలో పనిచేస్తూ సామాజీక సేవ కార్యక్రమాల్లో పాల్గొంటూ సామాజీక సేవ కార్యక్రమంలో చురుగ్గ పనిచేసింది. ఆమె పనితనాన్ని గుర్తించి హైదరాబాద్‌లో ఇంఫాక్ట్ ఫౌండేషన్ ఛైర్మన్ గంప నాగేశ్వర్‌రావు చేతుల మీదుగా సికింద్రాబాద్‌లోని హోటల్ మినర్వాలో మలమంచి అరుణజోషికి ఘనంగా సన్మానించి అభినందించారు. అనంతరం బెస్ట్ ఎగ్జిక్యూటీవ్‌గా గుర్తించి సర్టిఫికెట్‌ను కూడా వారి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంఫాక్ట్ సంస్థ ఫౌండర్ గంప నాగేశ్వర్‌రావు సినీ నటుడు ప్రదీప్, ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ రాంచంద్ర, కె.మాధవి తదితరులు ఉన్నారు.

## అమ్మవారి ఆశీస్సులతో విజయం తథ్యం

**కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తనయుడు విశ్వజిత్‌రెడ్డి**

**కోట్‌పల్లి జూన్ 01, ప్రభాతవార్త;** అమ్మవారి ఆశీస్సులతో విజయం సిద్ధిస్తుందని చేవేళ్ళ పార్లమెంట్ బీజేపి పార్టీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తనయుడు కొండా విశ్వజిత్‌రెడ్డి, అన్నారు. శనివారం నాడు కోట్‌పల్లి మండల కేంద్రంలో శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం రెండోవ వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో వికారాబాద్ నియోజక వర్గం బిజేపి పార్టీ కో ఆర్డినేటర్ వడ్ల నందు, మండల పార్టీ అధ్యక్షులు క్రిష్ణయాదవ్, కోట్‌పల్లి మండలం సీనియర్ నాయకులు శివకుమార్, ఎంపీటీసీ బందయ్య, శరణారెడ్డి, రాజు, యాదగిరి రాజు, లక్ష్మణ్, చంద్ర య్య, మోనచారీ, మహేందర్, జగన్‌రెడ్డి, బాల్‌రాజ్, తిరుప తిరెడ్డి, రాంరెడ్డి, హన్మంతు, రావిరాల రవి, కావలి అనంతయ్య, వెంకటయ్య, యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## మృతుల కుటుంబాలకు చేయూత

**కేశంపేట, జూన్ 1, ప్రభాతవార్త** మండల పరిధిలోని లింగంధన గ్రామానికిచెందిన నాగిల్లా కరుణమ్మ వారం రోజుల క్రితం ఆస్వస్థతకు గురి కావడంతో హైదరా బాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. వారం రోజులుగా మృత్యువుతో పోరాడి శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న కేశంపేట జడ్పిటిసి విశాల శ్రావణ్‌రెడ్డి 5000 వేల రూపాయలు, రాజేందర్‌రెడ్డి 5000 వేల రూపాయలు, ప్రతాప్ 2000వేల రూపాయలు, అంబేద్కర్ యువజనసంఘం సభ్యులు 3000 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేవారు. ఈ కార్యక్రమం లో కేశంపేట ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నాగిళ్ల భాస్కర్ మరియు నర్సింహ బలరాం రామస్వామి వినయ్ కృష్ణ పాల్గొనా న్నరు.

## శ్యామ్‌రావు తండా వాసికి ఆర్థిక సాయం

**కేశంపేట, జూన్ 1, ప్రభాతవార్త** కేశంపేట మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామ సమీపంలోని శ్యామ్‌రావు తండాలో శనివారం ఎం నరేష్ వడదెబ్బతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కేశంపేట జడ్పి టిసి విశాలశ్రవణ్‌రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయంగా 5000 వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్దవెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు జంగయ్య ఒడక మల్లయ్య నందు తిరుపతి నరేష్ గణేష్ శ్రీను వినోద్ తదితరులు పాల్గొనా న్నరు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**తలకొండపల్లి, జూన్ 1, ప్రభాతవార్త** తలకొండపల్లి మండలం పెదూరు తాండలో సభవత్‌కిరణ్ (22) అనే యువకుడు అనారోగ్యంతో శనివారం మృతి చెందడం జరిగింది. ఈ విషయం గ్రామ కాంగ్రెస్‌పార్టీ నాయకుల ద్వారా తెలుసు కున్న మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దోకూరు ప్రభాకర్‌రెడ్డి 3000 వేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ శ్రీను పరీందర్ సురేందర్ చందర్ చందు బాలు పాండు కృష్ణ రవీందర్ ఎస్ గోపాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత

**తలకొండపల్లి, జూన్ 1, ప్రభాతవార్త** ఇటీవల అనారోగ్యంతో పోతుగంటి యాదయ్య మృతి చెందాడు. శని వారం మాజీ జాతీయ బిసి కమి షన్ సభ్యులు బిజెపి తల్లోజు ఆచారి పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యదర్శి శానమోని పాండు ప్రసాద్ 50 కేజీల బియ్యం వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెవైఎం రంగారెడ్డి జిల్లా పబ్లి సిటీ సెల్ కన్వీనర్ పోతుగంటి మహే ష్ 18వ బూత్ అధ్యక్షుడు అశ్వ ప్రహ్లాద్ శివప్రసాద్ పాల్గొన్నారు

# బడి బయట పిల్లలను బడిలో చేర్పించాలి : ఎంఇవో

**నర్సాపూర్ జూన్ 1. ప్రభాతవార్త :**

గ్రామాల్లోగాని పట్టణాల్లోగాని బడిబయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించాలని ఎంపిడివో మధులత, మండల విధ్యాధికారి బుచ్యానాయక్ లుఅన్నారు. శనివారం నర్సాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో బడి బాట కార్యక్రమంపై ఎంపిడివో మధులత అధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మధులత, ఎంఈవో బుచ్యానాయక్‌లు మాట్లాడుతూ బడి బాట కార్యక్రమంలో బాగంగా గ్రామాల్లో, పట్టణాల్లో 6 నుండి 14 సంవత్సరాలు వయస్సు నిండిన పిల్లలను పాఠశాలలో చేర్పించాలని తెలిపారు. అదేవిదంగా గ్రామాల్లో అంగన్‌వాడి కేంద్రాల్లో ఉన్న 0 నుండి 5 సంవత్సరాల వయస్సుగల పిల్లల వివరాలను సేకరించాని సూచించారు. గ్రామాల నుండి ప్రవైటు పాఠశాలలకు ఎంతమంది పిల్లలు వెళ్తున్నారో వివరాలను సేకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బాగంగా గ్రామాల్లో సర్వే నిర్వహించి వివరాలన్ని ప్రాథమిక పాఠశాలలోగల విలేజ్ ఎడ్యుకేషన్ రిజిస్ట్రర్‌లలో హెచ్‌ఎం లు నమోదు చేయాలన్నారు. గ్రామాల్లో సేకరించిన వివరాలన్ని మండల స్థాయి కార్యాలయాలకు అందేలా చూడాలని సూచించారు. బడి బయట పిల్లలను యుఆర్ఎస్ లోగాని కెజిబివిలలో గాని చేర్పించాలని ఎవరూ విధ్యకు దూరం కాకుడదని ఎంపిడివో మధులత, ఎంఈవో బుచ్యానాయక్ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మేరకు అధికారులు మండల తహాశీల్దార్ కమలాద్రి, ఎంపిడివో మధులత, ఎంఈవో బుచ్యానాయక్, ఎస్ఐ పుష్పరాజ్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్, ఎన్‌జివో, హెచ్‌డబ్ల్యు వోనర్సింలు, శేషచారి,ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుజాత, ఎంఎన్‌వో తారాసింగ్, సిఆర్‌పి లసుజాత, భైరవరెడ్డి, నర్సింహాచారి ఉన్నారు.



పాతలింగయ్యపల్లిలో హనుమాన్ పల్లకి సేవను ఊరేగిస్తున్న భక్తులు

## ఘనంగా హనుమాన్ ఆలయ వార్షికోత్సవం

**పాపన్నపేట, జూన్ 1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పాత లింగయ్యపల్లిలో శనివారం హనుమాన్ ఆలయ 10వ వార్షికోత్సవ ఉత్సవాలను భక్తులు నేత్ర పర్వంగా జరుపుకున్నారు. గ్రామంలో 21 రోజుల పాటు దీక్షలు నిర్వహించిన హనుమాన్ మాలధార భక్తులు శనివారం ఇరుముడిని వేసుకుని కొండగట్టుకు పయనమయ్యారు. ఉదయం ఆలయంలో అభిషేకం, చందనోత్సవం, యజ్ఞం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంనుంచి ముస్తాబు చేసిన పల్లకిలో హనుమంతుడి ఉత్సవ విగ్రహాన్ని ప్రతిష్టించుకుని గ్రామంలోని పురవీధుల గుండా శ్రీ రాయ జయ రామ జయ జయ రామ నామ స్మరణతో భక్తి శ్రద్దలతో పల్లకి సేవ నిర్వహించారు. చీకోడ్ సొసైటీ చైర్మన్ దత్తరాజు దంపతులు, ధానయ్య దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆలయానికి చేరుకున్న భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాణి కిష్టయ్య, మల్లేశం, లింగం, దుర్గాగౌడ్, శంకర్‌గౌడ్, సాయగౌడ్, కిష్టాగౌడ్, ఆంజనేయులు, హనుమాన్ మాలధారులు, భక్తులు పాల్గొన్నారు.

## గజ్వేల్‌లో ఘనంగా హనుమాన్ జయంత్యోత్సవం



హనుమాన్‌కు పూజలు నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

**గజ్వేల్ టౌన్, జూన్ 1 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ఉన్న హనుమాన్ దేవాలయాల్లో శనివారం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అంగడిపేట హనుమాన్ దేవాలయం, పాండవుల చెరువు కట్టపై ఉన్న హనుమాన్ దేవాలయం, వాగడ్డ హనుమాన్ దేవాలయంలో హనుమాన్ భక్తులు, మాలధారణ స్వాములు పెద్దసంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించడం జరిగింది. అంగడిపేట హనుమాన్ దేవాలయంలో ఆలయ పూజారి విఠాల మురళీమోహన్‌శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకం, తమలపాకులతో పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, దుర్గాప్రసాద్, అత్తెల్లి శ్రీనివాస్‌లు పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించారు. జయంతోత్సవంలో పాల్గొన్న భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలతో పాటు అన్న ప్రసాదం అందజేశారు.

**హుస్నాబాద్‌లో...**



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

**హుస్నాబాద్, జూన్ 1, ప్రభాతవార్త :** పట్టణంలోని శివాజీ నగర్‌లో గల శ్రీ దాస ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం హనుమాన్ జయంతి సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ దంపతులు చందనాభిషేకం, నాగవల్లి దళర్చన,పడమాల లాంటి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతున్ని వేడుకున్నట్లు సూచించారు. అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వాల సుప్రజపవీన్‌రావు, కోఆప్షన్ సభ్యులు శంకర్‌రెడ్డి, ఎండి అయూబ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

**కొల్చారం మండలంలో...**



హనుమంతుడికి పూజలు చేస్తున్న మాధవానంద సరస్వతిస్వామి

**కొల్చారం, జూన్1 ప్రభాతవార్త:** హనుమాన్ నామ స్మరణతో కొల్చారం మార్మోగింది. శనివారం కొల్చారంతో పాటు మండల వ్యాప్తంగా హనుమాన్ జయంతి వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. రంగంపేట గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకల్లో మాధవానంద సరస్వతిస్వామి పాల్గొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అలాగే సంగాయిపేట హనుమాన్ దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి, అన్నదానం ఏర్పాటుచేశారు. భక్తులు పెద్దఎత్తున తీర్థప్రసాదాలు స్వీకరించారు.

**చిన్నశంకరంపేట మండలంలో...**

**చిన్నశంకరంపేట, జూన్ 1,ప్రభాతవార్త:** మండల వ్యాప్తంగా హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నశంకరంపేట పట్టణ కేంద్రంలోని హనుమాన్ జన్మదినం సందర్భంగా అభయాంజనేయ స్వామి ఆలయంలో అభిషేకం,చందనం, హోమం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నధాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ ఆలయాలు ఉదయం నుంచే భక్తులతో కిటకిటలాడాయి.

**పటాన్‌చెరులో...**

**పటాన్‌చెరు, జూన్ 1, ప్రభాతవార్త:** హనుమాన్ జయంతిని పురస్కరించుకొని పటాన్‌చెరు పట్టణంలోని శాంతినగర్ శ్రీప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం, జేపీ కాలనీ శ్రీ పంచముఖి హనుమాన్ దేవాలయాల్లో నిర్వహించిన హనుమాన్ జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భగవాన్ ఆంజనేయుడి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే జీఎంఆర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్‌కుమార్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



హనుమాన్ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

